## మహాదుర్గగా దర్శనమిచ్చిన అవలంగి నీలమని అమ్మవారు

విశాలాంధ్ర - జలుమూరు : శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా సారవకోట మండలం అవలంగి గ్రామంలో కొలువైయున్న నీలమణి అమ్మవారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాదుర్గ అమ్మవారి దర్శనం ఇచ్చింది. అంగరంగ వైభవంగా చండీ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. దేవిని దర్శించేందుకు అవ లంగి గ్రామం చీడిపూడ బుడితి పలు గ్రామాల భక్తులు వందల సంఖ్యలో పాల్గొని అమ్మ ఆశీ స్సులు అందుకున్నారు.

## నందిగాంలో ప్రత్యేక మండపంలో దుర్గామాత

విశాలాంధ్ర - నందిగాం : మండలంలోని నందిగాం, నర్సిపురం, కాపు తెంబూరు గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దేవి పీఠాలు ఆధ్యాత్మిక శోభతో కలకలలాడుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా పెద్ద తామరపల్లిలో పెద్ద దేవాంగుల వీధిలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి మండపం వద్ద పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పూజలు అందుకునేందుకు సిద్ధమైన గ్రామ దేవత

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అలుదు పంచాయితీ వడ్డినవలస ప్రధాన రహదారి ప్రక్కన కొలువైన గ్రామ దేవత అమ్మవారు విజయదశమి పర్వదినం శుక్రవారం పూజలు అందుకునేందుకు సిద్ధమైంది. గ్రామస్తులు ఎంత ఉత్సాహంగా అమ్మవారిని అలంకరించారు. శుక్రవారం తెల్లవారి నుండి అమ్మను దర్శించి ప్రత్యేక పూజలు చేయుటకు పలువురు మహిళలు సిద్ధమయ్యారు.

## బోరుభద్రలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం బోరుభద్ర బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద, మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. భవాని భక్తులు, గ్రామస్తులు అధ్వర్యంలో శుక్రవారము పురోహితులు బూరాడ శ్రీనివాసశర్మ పుణ్య స్త్రీలతో కుంకుమ పూజలు చేయించారు. ఈ పూజలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు పాల్గొని కనకదుర్గ అమ్మవారి ముందు పూజలు చేసారు. అలాగే నౌపడ పంచాయితీ సీతానగరం లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

## తంతి తపాలా సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నందిగాం : వినియోగదారులు తంతి తపాలా సేవలు వినియోగించుకోవాలని టెక్కలి డివిజన్ అసిస్టెంట్ సూపరింటెంట్ డివిఎస్ ప్రతాప్ కుమార్ కోరారు. స్థానిక తంతి తపాలా కార్యాలయంలో తంతి తపాలా శాఖ ప్రజలకు అందజేస్తున్న సేవలు గూర్చి శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శనివారం అక్టోబర్ 12 తేదిన విజయదశమి పర్వదినం పురస్కరించుకుని దసరా పండగ మంచి విజయానికి చిరునామాగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి శ్రీకాకుళం జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా, సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని, దసరా వండుగ సందర్భంగా జిల్లా ప్రజలు ప్రారంభించిన ప్రతీ పని విజయవంతం కావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## అనుమానం, అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం జిల్లా పోలీసులకు సంబంధించి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో రోబరీ, చైన్ స్నాచింగ్ అను రెండు కేసులు, సోంపేట పోలీస్ స్టేషన్ చైన్ స్నాచింగ్ ఒక కేసులకు సంబంధించిన నలుగురు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు సంబంధించి రెండు కేసులలో సుమారు 7 లక్షల 70 వేలు రూపాయల విలువగల 11 తులాల బంగారు ఆభరణాలు కేసు ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగిందని, అదేవిధంగా సోంపేట పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక కేసులో 4 1/2 తులాల బంగారు ఆభరణాలు ఒడిషా రాష్ట్రం బరంపూర్ లోగల మనప్పరం ఫైనాన్స్ లిమిటెడ్ లో తాకట్టు ఉన్న కేసు సొత్తు రికవరీ నిమిత్తం వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిందితులు సింగల్ గా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ ముద్దాయి కిరణ్ కుమార్ తండ్రి రాజగోపాల్ ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ చేసి ఒక్కరు ఉంటున్న వృద్ధులు ఇల్లును ముందు రోజు గమనించి మరుసటి రోజు కిరణ్, ఉమామహేశ్వర లతో కలిసి వారు ఎంచుకున్న ఇంట్లోకి ఎవరో ఒకరు మాత్రమే ఇల్లు అద్దెకు కావాలని చెప్పి ఇంట్లో ప్రవేశించి సదురు మహిళలను బెదిరించి బంగారు ఆభరణాలు దొంగలించడం చేస్తుంటారన్నారు. ఉమామహేశ్వరరావు మెలియపుట్టి పోలీస్ స్టేషన్లో పాత నేరస్తుడు అని, అదేవిధంగా వీరికి ఒక మహిళ కూడా నేరాలకు సహకరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలకు సూచన... జిల్లా ప్రజలు అనుమానం ఉన్న, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు తారసపడితే అటువంటివారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు తెలపాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు నివాస గృహాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలు అరికట్టువచ్చని తెలిపారు.

## అమ్మవారి దర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర - జలుమూరు : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో కొలువైయున్న శ్రీ నీలమణి అమ్మవారుని విజయదశమి పర్వదినం సందర్భంగా పలు ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు శుక్రవారం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పలు శాఖల అధికారులు, పోలీస్ శాఖతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశారు. పలువురు భక్తుల ప్రసాదం పంపిణీ కోసం ఏర్పాట్లు, తాగునీరుతో పాటు అన్ని ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు టీడీపీ మండల అధ్యక్షులు పైలబాబ్జి, టౌన్ అధ్యక్షులు సైలాడ సతీష్, ఎంజీఆర్ యువసేన మండల అధ్యక్షులు గోకవలస అశోక్ కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి టి.వాసుదేవరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల పుట్టిన రోజు నాడు తండ్రి ఉదారత..

### అన్నార్థులకు అన్నదానంతో పాటు వస్త్రాదానం

విశాలాంధ్ర - టెక్కలి : స్థానిక తెంబూరు రోడ్ లో ఉన్న తేజ రెస్టారెంట్ అధినేత ఇంటూరి రమేష్, కల్పన దంపతులు తమ కుమారుడు నిఖిల్, కుమార్తె లాస్య పుట్టినరోజు సందర్భంగా అన్నార్తులకు ఆకలి తీర్చాలనే ఆలోచనతో టెక్కలి అంబేద్కర్ జంక్షన్ వద్ద అభయం ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఆశరాలేని అభాగ్యులకు చికెన్ బిర్యానీతో పాటు ఆడవాళ్ళకు చీరలు, మగవారికి లుంగీలు, టవల్స్ ను పిల్లల చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ వలే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ముందుకు వస్తే మరికొంత మంది అభాగ్యులకు ఆకలి తీర్చవచ్చని కోరారు. నేటికీ ఈ నిత్య అన్నదాన కార్యక్రమం 788 రోజులు పూర్తి చేసుకుందని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన తైక్వాండో క్రీడాకారులు

విశాలాంధ్ర - టెక్కలి : ఈ నెల 6, 7, 8వ తేదీల్లో తిరుపతిలో గల శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో టెక్కలి ఎన్టీఆర్ క్రీడా కేంద్రం కీ చెందిన అండర్ 14 బాలికల 29 కేజీల విభాగంలో మెంద తపస్వి స్వర్ణ పతకం సాధించగా, అండర్ 17 బాలికల 55కేజీల విభాగంలో పులిబంద. జాస్విక స్వర్ణ పతకం సాధించగా, బాలుర అండర్ 14 29 కేజీల విభాగంలో ఎస్.మోహిత్ రజత పతకం సాధించారు. ఈ విజయం పట్ల డిఎస్డిఓ డా.కళ్లేపల్లి శ్రీధర్, కోచ్ నర్సిపురం శేఖర్ క్రీడాకారులుకు అభినందనలు తెలిపారు. టీం మేనేజర్లు పడాల అక్షా, తాస్వి హర్షం వ్యక్తం చేశారు.

## దేశ సేవ చేసి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలి

### ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : దేశ సేవకు మించిన సేవ లేదని, దేశ రక్షణకు నిరంతరం పాటుపడుతూ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు సింహాద్రి,కల్ల కృష్ణ అగ్ని వీర్ సెలక్షన్లో ఎంపిక అయిన సందర్భంగా కొత్తపుట్టుగ గ్రామంలో శ్రీ జగద్గురు యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ కన్నతల్లిని ఉన్న ఊరుని, మాతృదేశాన్ని యువత ఎప్పటికీ మరువకూడదని సేవలో తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గురు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సంతోష్, నర్తు నాగరాజు, గ్రామస్తులు నర్తు సీతయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి ప్రక్కన జంగల క్లియరెన్స్ చేయండి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట జంక్షన్ నుండి మండల కేంద్రంలో జలుమూరు వెళ్లే పింద్రువాడ జర్లంగ్ ప్రధాన రహదారి ప్రక్కన ముళ్లపొదలు పెరిగినందున ప్రయాణికులు క్షణక్షణం భయం భయంగా ఉన్నారు. ఎదురెదురుగా వచ్చిన వాహనాలు కనిపించక పోవడంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి ప్రధాన రహదారి ప్రక్కనే చెట్లు ధట్టంగా ఉండగా కనీసం రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరారు.

## సేవా కార్యక్రమాలతో డాక్టరేట్ సాధించిన వెంకటేష్

విశాలాంధ్ర - టెక్కలి : మండలం పోలవరం గ్రామానికి చెందిన ధవళ వెంకటేష్ కి చెన్నైలో జరిగిన గ్లోబల్ ఎచీవర్స్ కౌన్సిల్ అవార్డు కార్యక్రమంలో సౌత్ వెస్టర్న్ అమెరికన్ యూనివర్సిటీ వారు సోషల్ వర్క్ లో భాగంగా డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. వెంకటేష్ కొన్నాళ్లు జర్నలిస్టుగా కూడా పనిచేశారు. ఈ నేపథ్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అవార్డుకు ఎంపిక చేశారు. దవల చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మరింతగా సేవా కార్యక్రమాలు చేస్తానని దవల వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు. తన సేవా కార్యక్రమాలు గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసిన యూనివర్సిటీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున క్రిమినల్ కేసులు వాదించ డానికి రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇటీవల నియమించిన మెండ లక్ష్మీనారాయణ ను శుక్రవారం తన స్వగ్రామమైన సంతబొమ్మాలి మండలం కృష్ణచంద్రాపురం లో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డివి.వివేకానంద, కార్యదర్శి ఎస్.దివాకర్, న్యాయవాదులు పి.సాయిరాజు, పి.ఆనంద్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనం తరం లక్ష్మీనారాయణను శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివేకానంద మాట్లాడుతూ టెక్కలిలో నూతన కోర్ట్ భవనాలు ఆవశ్యకతను తెలియజేస్తూ, నూతన కోర్ట్ భవనాలుకు అవసరమైన అనుమతులు నిధులు మంజూరు చేయించడానికి తన వంతు కృషి చేయాలని కోరారు.

## ప్రభుత్వం కీలక నిర్ణయంపై హర్షం

విశాలాంధ్ర - టెక్కలి : దేవాలయాలు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ఆలయ సాంప్రదాయ ఆగమ వైదిక వ్యవహారాల్లో ఉన్నతాధికారులు ఈవో లు జోక్యం చేసుకోకూడదు అని దేవాదాయ శాఖకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో కి హర్షం వ్యక్తం చేస్తూ టెక్కలి నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సభ్యుడు రాజేష్ అర్చకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందులో నియోజకవర్గ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి..రెవెన్యూ డివిజనల్ అధికారి అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక జిల్లా ఆసుపత్రిని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా ఆస్పత్రిలోని ఓపి, గర్భిణీలు, క్యాజువాలిటీ, జనరల్, సిటీ స్కాన్, ఎమర్జెన్సీ, దయాలసిస్, ఆరోగ్యశ్రీ మొదలైన వార్డులను ఆయన పరిశీలించారు. రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులకు అందుతున్న సేవలపై రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కొంతమంది రోగులు తమ సమస్యలను తెలియపరచిన వెంటనే సంబంధిత సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ బొడ్డేపల్లి.సూర్యరావు కు ఆదేశించారు. రోగులు ఉన్న ప్రదేశాలలో విద్యుత్తు లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు, త్రాగునీరు తక్షణమే సమకూర్చాలని తెలిపారు. పారిశుద్ధ్యం పై దృష్టి సారించి మెరుగుపరచాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వైద్యాధికారులకు తెలిపారు. ఆస్పత్రిలో రోగికి రోగితో వచ్చిన కుటుంబీకులకు తప్పనిసరిగా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన సామాగ్రి, సిబ్బంది కొరత వివిధ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టిలో పెట్ట పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ తనిఖీలలో వైద్య అధికారి డాక్టర్ సూర్యారావు, వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ నేలవేణి, స్టాఫ్ నర్సులు, సూపర్వైజర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బాలికలు విద్యావంతులుగా ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అకాంక్షించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఐసిడిఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇటీవల కాలంలో వారిదే పైచేయి అవుతుండడం హర్షణీయమన్నారు. క్రీడలు, చదువు తదితర అంశాల్లో రాణిస్తుండడం గర్వకారణమని పేర్కొన్నారు. అయితే కొన్ని కుటుంబాల్లో ఇప్పటికీ బాలకలపై చిన్నచూపు చూస్తుండడం సరికాదన్నారు. ఐసిడిఎస్ పిడి బి.శాంతిశ్రీ మాట్లాడుతూ బాలికలు ఉన్నతంగా చదువుకొని దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా లిఆడపిల్లలను కాపాడు కుందాంలి పేరుతో ఉన్న పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించి సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని డే అండ్ నైట్ నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకూ నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించగా శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డిఎస్డిఓ శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు, డిఐపిఆర్ఓ చెన్నకేశవ రావు ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 16న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమంను విజయవంతం చేయండి

### యువజన కాంగ్రెస్ నాయకులు పూడి పిలుపు

విశాలాంధ్ర - పలాస : జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు ఈ నెల 16న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరగబోయే నౌకరీ బనావ్ నిషా నహి అనే ఛలో ఢిల్లీ కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు ఆసుపత్రిలో ఛలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు డా.పూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జయప్రదం అయ్యే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువత ప్రత్యేక దృష్టి వహించవలసిందిగా డా.కిరణ్‌కుమార్ కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.దువ్వాడ జీవితేశ్వర రావు మట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మోడీ సర్కార్ నిరుద్యోగుల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. మోడీ సర్కారు నిరంకుశ పాలనలో మాదకద్రవ్యాల వాడకం ఎక్కువ అవుతుందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో విఫలమైన సర్కార్‌ను ఎండ కొడుతూ జరగబోయే నౌకరీ దేవ్ నాషా నహి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగుడు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల మీద చర్యలు తీసుకోవాలి

### డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి యడ్ల గోపి

విశాలాంధ్ర - సారవకోట : సోషల్ వెల్ఫేర్ ల్యాండ్ కాలనీ కోసం అప్పటి ప్రభుత్వాలు కేటాయించాయని, ఆ ల్యాండ్ ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉండడంతో ఎస్సీల అవసరాలకు వాడారని, ఆ ల్యాండ్ ఇతర కులాల వారు ఆక్రమి స్తున్నారని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసు కోవాలని డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి కోరారు. అంబేద్కర్ పల్లెబాటలో భాగంగా మండలంలోని కిరికి పంచాయతీ భద్రాచలం ఎస్సీ కాలనీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యపై చర్చించారు. సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలు ఊరుకు దూరంగా ఉంటాయని, ఆ కాలనీలో సరైన మౌలిక సదుపాయాలు కూడా ఉండవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న ఇతర ల్యాండ్లు కూడా ఇతర కులాల వారు ఆక్రమించి ఆ విషయం అడిగితే భౌతిక దాడులకు తెగబడడం దారుణమన్నారు. ఆక్రమిత స్థలంలో పక్క గృహాలు నిర్మాణం చేపడుతున్నారని వెంటనే ఆ నిర్మాణం నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల స్థలాలను ఆక్రమించిన, వారి పై దాడులు చేసిన వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు టి. ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కాలువల సమస్యలపై పర్యటించిన మంత్రి...

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ కాలనీ సమీప ప్రధాన కాలువల సమస్యలపై శుక్రవారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించారు. ప్రతి వీధి వీధికి వెళుతూ ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపాటి వర్షాలు పడితే వీధి మొత్తం వర్షపు నీరుతో చెరువుల తలపిస్తుందని, ఆ వర్షపు నీరు ఇళ్లల్లోకి చొరబడుతుందని, కొన్ని వీధులలో కాలువలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రధానంగా ఉన్న కాలువాలను పరిశీలించి, వాటి వివరాలను రెవెన్యూ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ సమస్యలను అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తానని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, ఎంపీడీవో లక్ష్మీబాయి, పంచాయతీ ఈవో జగన్నాథరావు, మండల యువత అధ్యక్షులు కోళ్ల లవకుమార్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారి ప్రక్కన నెలకొల్పియున్న దేవి శరన్నవరాత్రులు ముగింపు కార్యక్రమం శుక్రవారం దశమిపర్వదినం సందర్భంగా సాయంత్రం నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, కమిటీ సభ్యులు కలింగపట్నం గణేష్, నల్ల సత్యం, ఇతర సభ్యులు తెలిపారు. గత తొమ్మిది రోజులుగా అనేక పూజలు హెూమములు అష్టోత్తర నామములు దేవి సహస్రనామాలు జరుపుకున్నట్లు వారు తెలిపారు. వేద పండితులు మావుదూరి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ప్రతినిత్యం పలువురు మహిళలు పాల్గొని అమ్మ ఆశీస్సులు అందుకున్నారు. మోటార్ యూనియన్ మరియు వర్తక సంఘం ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

### డ్వామా పీడీ సుధాకర్‌రావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్లాంటేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి టార్గెట్లను చేరుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి సుధాకర్ రావు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఎచ్చెర్ల మండలంలోని ఎస్ ఎస్ ఆర్ పురం, జరజాం పంచాయతీల పరిధిలోని ప్లాంటేషన్ పనులతో పాటు ఇంకుడు గుంతలు, హౌసింగ్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ శతశాతం ప్లాంటేషన్ పనులు జరగాలని అదే సమయంలో క్షేత్రస్థాయిలో నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. వ్యక్తిగత పండ్లు పండ్ల తోటలో పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్న పీడీ పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందరికీ అందుతుందని, వాతావరణ సమతుల్యత పడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకుడు గుంతలు పనులను కూడా చేపట్టినట్లయితే భూగర్భ జల వనరులు పెంపొందడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చు అన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన అవగాహనను ప్రజలకు కల్పించారన్నారు. క్షేత్రస్థాయిలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ శోభారాణి, ఈసీ, ఇతర ఉపాధి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు వేల మందికి అన్న సంతర్పణ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : బైపల్లిలో శుక్రవారం రెండు వేలు మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రులు సందర్భంగా పలు రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారిని భక్తులు దర్శించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. భజన కళాకారులు భక్తి గీతాలతో ప్రజలను అలరించారు..ఈ కార్యక్రమంలో పూజ కమిటీ సభ్యులు బి.శివకుమార్, కె.కామేశ్వరరావు, చాణక్య, చిగటి కామేశ్వర్‌రావు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని బలగలోని బాలాత్రిపుర సుందరీ కాలభైరవ ఆలయాన్ని దర్శించుకున్న కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ నాగావళి నది ఒడ్డున ప్రశాంత వాతావరణంలో ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందడం ఆనందంగా ఉందని, ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆలయాలకు వస్తుంటారని వారి మానసిక స్థితిని తెలుసుకొని వారిని సరైన మార్గంలో నడిచేలా ఆలయ అర్చకులు సూచనలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు గణేష్ గురూజీ కేంద‌మంత్రితో మాట్లాడుతూ దేవీ శరన్నవ రాత్రులు సందర్భంగా ఆలయ ఆవరణలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ప్రతీరోజూ ప్రత్యేక, కుంకుమ పూజలు, లలితా సహస్ర పారాయణం, గాజులు, కలాలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం అమ్మవారి మొక్కులు తీర్చుకుని గణేష్ గురూజీ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బాలా త్రిపుర సుందరీదేవి అని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి గిరిజాశంకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులోకి వంటనూనె ధరలు

### ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర - **ఆమదాలవలస** : సామాన్యులకు అందుబాటులోకి వంటలు ధరలు ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం రైతు బజా ర్లో రైతు ధరలపై వంట నూనెల విక్రయ కేంద్రా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికు మార్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో వంట నూనె ధరలు పెరగడంతో వినియో గదారులు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజలకు రాయితీపై వంట నూనెను విక్రయించడం జరుగుతుంద ని వివరించారు. రైతు బజార్లో పామాయిల్ లీటర్ (850 గ్రాములు) రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ (910 గ్రాములు) రూ.124 చొప్పున విక్రయించనున్నట్లు రవికుమార్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డు పై మూడు లీటర్లు పామాయిల్, ఒక లీటర్ సన్ఫ్లవర్ ఆయిల్ చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్ర మంతా ఒకే ధరపై అందుబాటులో ఉంటా యని వివరించారు. ఈ అవకాశాన్ని కార్డు వినియోగదారులు సద్వినియోగం చేసుకో వాలని ప్రజలను రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, డిటి హను మంతు మురళీమోహన్, నాయకులు తమ్మినేని చంద్ర శేఖర్, కూన బానోజీరావు, కూన ఆంజ నేయులు, బోర గోవిందరావు, గోండు రవి, ఐ.విశ్వనాథం, కూన రాము, ఎన్ని శ్రీదేవి, నాగళ్ళ మురళి, షాప్ యజమాని కింతిలి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరంలోని అరసవల్లికి చెందిన వద్ది కళ్యాణికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అందజేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో వద్ది కళ్యాణికి గురువారం ఈ చెక్కును అందజేస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన వద్ది కళ్యాణి తన అనారోగ్యానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని తెలిపారు. ఇదే విషయానికి తనకు విన్నవించుకోగా కళ్యాణి ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు నాయుడుకు తాను వివరించినట్టు చెప్పారు. సీఎం స్పందించి రూ.1.5లక్షల చెక్కును మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా వద్ది కళ్యాణి కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే గొండు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన ఉత్పత్తులను ఓ.ఎన్.డీ.సీ.లో చేర్చాలి

విశాలాంధ్ర - హిరమండలం : గిరిజన ప్రాంతాలలో మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓ.ఎన్ .డి.సి) ప్లాట్ ఫామ్‌లో నమోదు చేస్తున్నట్లు వెలుగు ఏ.పి.ఎం. పైడి కూర్మారావు శుక్రవారం తెలిపారు. మండలం లోని లోకొండ పంచాయితీలో మామిడి జ్వాల గ్రామ సంఘం పరిధిలోగల నౌగూడ లో ఏర్పాటు చేసిన మన్యదీపిక వన్ ధన్ వికాస కేంద్రాన్ని పరిశీలించి సభ్యులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా వేల్యూ ఎడిషన్ చేసుకోవడానికి సప్లై చేసిన మిషనరీలను సక్రమంగా ఉపయోగించుకొని నిత్యం ప్రాసెసింగ్ జరగాలని తెలిపారు. ఈ. కామర్స్ లోనికి తేవడానికి తయారవుతున్న వస్తువుల నాణ్యతను బాగా మెరుగుపరచి మంచి ప్యాకింగ్, బ్రాండింగ్, లోగో, తదితర అంశాలను ఆన్లైన్లో నమోదు చేయించి గిరిజన మహిళల ఆదాయం పెంపు కొరకు నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, వి.వో.ఏ. బొంతు సరస్వతి తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు జయంతి, శ్రీదేవి, అప్పన్న, అశిరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో దుర్గమ్మ

విశాలాంధ్ర - పొందూరు : స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీకంచి కామాక్షి అమ్మవారి ఆలయాల్లోను, పొందూరు శ్రీసైనవాడ, రాపాక గ్రామంలో గల దుర్గమ్మ సన్నిధానంలో శుక్రవారం అమ్మవారిని మహిషాసుర మర్ధిని అవతారంలో అలంకరించారు.స్థానిక, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు హెచ్చు సంఖ్యలో పాల్గొని అమ్మవారిని సందర్శించారు. భక్తి ప్రపత్తులతో ఆరాధన జరిపారు. కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ఆదివన్నె జగదీశ్వరరావు (శ్రీను), కంచి కామాక్షి ఆలయంలో రుత్వికులు కూనపులి సూర్యనారాయణ, కూనపులి రామకృష్ణమాచార్యులు, గన్నవరపు నాగేశ్వరరాచారులు వంటి వేద పండితుల మంత్రోక్షణనుల మధ్య వైభవంగా తల్లి పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి భక్తులు తల్లి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా దసరా పండుగ

విశాలాంధ్ర - రణస్థలం : మడలంలో ఈ రోజు విజయదశమి సందర్భంగా వారి సహకారంతో బాలవికాసు ప్రోగ్రాంలో భగంగా కొండములగాం గ్రామంలో పాఠశాల పిల్లలతో దసరా ఉత్సవాలు నిర్వహించుట జరిగినది. ఈ సందర్భంగా పిల్లలకు దసరా పండగ ప్రాముఖ్యతను గూర్చి వివరించుట జగింది పిల్లలు దసరా పాటలు పాడుతూ వీడులలో సందడి చేశారు. పెద్దలు పాతకాలాన్ని గుర్తుచేస్తున్నారు అని మన సంస్కృతి సాంప్రదాయాలు మరచ్చి పోకుండా గుర్తు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎ.రమణమూర్తి పాల్గొన్నారు.

## అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం చేసిన టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ 2022లో విడుదల చేసినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని, పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్సహించాయన్నారు. ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## భవానీ భక్తులకు స్పెషల్ ట్రైన్ సౌకర్యం

విశాలాంధ్ర - పొందూరు : విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లే భవాని భక్తులకుస్పెషల్ ట్రైన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈనెల 17వ తేదీన ఉదయం 6 గంటలకు శ్రీకాకుళం రోడ్డు నుండి బయలుదేరుతుంది. ఆంధ్ర తెలంగాణ భక్తుల పాలిట కల్పవల్లిగా, పిలిస్తే పలికే తల్లిగా, భక్తులు ఆరాధ్య దైవంగా విజయవాడలో వెలసి ఉన్న జగజ్జనని లోకవిక్షేత మాత కనకదుర్గమ్మ దర్శన భాగ్యం అందరికీ కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. శ్రీకాకుళం జిల్లా నుండి బయలదేరి ఈ ట్రైన్ విజయనగరం విశాఖపట్నం అనకాపల్లి ల మీదుగా విజయవాడ దుర్గమ్మ దేవస్థానానికి చేర్చి, దర్శనం అనంతరం రాత్రి 8 గంటలకు విజయవాడలో బయలుదేరే సౌకర్యాన్ని కల్పించింది. భవాని భక్తులు, ఆధ్యాత్మిక భక్తులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైల్వే బోర్డు కమిటీ సభ్యులు,రాష్ట్ర బిజెపి ఆర్థిక కో కన్వీనర్ కిల్లి శ్రీరామ్మూర్తి, శ్రీకాకుళం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బలివార సత్యనారాయణ, మండల బిజెపి నేత పేరురి శ్రీనివాస్లు భక్తులకు కోరారు.

## మొండి చర్మవ్యాధి గ్రస్తునికి మందులు అందజేసిన స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానం గా పనిచేస్తున్న కేపి స్పందన ఫౌండేషన్ శుక్రవారం కోటబొమ్మాళి మండలం, సోమనాథపురం గ్రామానికి చెందిన బొడ్డాపు సహదేవ్ గత మూడు నెలలుగా ఒక మొండిదైన చర్మ వ్యాధితో బాధ పడుతూ తిండి లేక వైద్యం చేపించుకునే స్థోమత లేక, తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ గ్రామానికి చెందిన రామారావు అనే యువకుడు చొరవ తీసుకొని స్పందన ఫౌండేషన్ కు బాధితుని ఆర్తనాదం సంఘానికి వినిపించి సహాయం కోరగా, సభ్యులు సత్వరమే స్పందించి, పోషకాహార పదార్థాలు మొత్తం పది వేల రూపాయల మందులు టెక్కలికి చెందిన దుంప చంద్రశేఖర్, సింహాచలం మరియు ఇతర స్పందన సభ్యులు ద్వారా సమకూర్చి అందించారు. ప్రస్తుతం ఇరవై రోజుల్లోనే 50 శాతం తగ్గిందని, త్వరలోనే కోలుకుంటానని దేవుడిలా సాయం చేసిన మీ రుణం తీర్చుకోలేనిది అని తెలిపారు. కార్యక్రమం లో సంస్థ అధ్యక్షులు షణ్ముఖరావు మాష్టారు, సిమ్మన్న, రామారావు పాల్గొన్నారు.